ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 382 అర్జీలు

తిరుపతి కలెక్టరేట్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త ఃతిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 382 అర్జీలు అందాయి. కలెక్టరేట్‌కు చేరుకున్న అర్జీదారులు, ఫిర్యాదుదారుల నుంచి జేసీ శుభం బన్సల్ సంబంధిత అధికారులతో కలిసి వినతి పత్రాలు అందుకున్నారు. జేసీ మాట్లాడుతూ ప్రతి అర్జీదారునికి న్యాయం చేసేవిధంగా జిల్లా, డివిజన్, మండల, గ్రామీణ స్థాయి అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ హెచ్చరించారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

నగల దుకాణం దొంగతనంలో ఐదుగురికి జైలు

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: కల్లూరులోని కరీముల్లా నగల దుకాణంలో 2019లో జరిగిన దొంగతన కేసులో ఐదుగురికి ఆరునెలల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధిస్తూ పాకాల కోర్టు జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమాదేవి మంగళవారం తీర్పు వెల్లడించారు. 2019 జూన్ 6న నగల దుకాణం నుండి 1500 గ్రాముల వెండి నగలును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించగా, బాధితుడు కల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసి, సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం, అన్నమయ్య జిల్లా వైలపాడు మండలం బోయపల్లికి చెందిన ఐదుగురిని 2019 ఆగస్టు 8న అరెస్ట్ చేశారు. ముద్దాయిలు ఆర్.అరుణ (45), డి.గీత (29), వి.ప్రభావతి (29), పి.విజయకుమారి (30), ఆర్.మణి (27) అందరూ బోయపల్లి గ్రామానికి చెందినవారే.

శ్రీసరస్వతీ దేవి అలంకారంలో
మరగదాంబిగా దేవి

కాణిపాకం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీమరగదాంబిగా సమేత మణికంఠేశ్వరాలయంలో సోమవారం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు మరగదాంబిగా అమ్మవారు చదువుల తల్లి సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈమేరకు ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమశేఖర్ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు స్వామి, అమ్మవార్ల మూలవిరాట్‌లకు ఉదయం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారిని శ్రీసరస్వతీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.ఈసందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కలు తీర్చుకున్నారు. ఇదిలా వుండగా సాయంత్రం సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. తిరిగి రాత్రి అలంకరించిన అమ్మవారిని ప్రత్యేక పల్లకిపై వుంచి మంగళవాయిద్యాల నడుమ కాణిపాకం గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అలంకారంలో
ముత్యాలమ్మ అమ్మవారు

చిల్లకూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మండలంలోని తూర్పు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. నాయి మొదటి రోజు ఉదయం గణపతి పూజ చండీ పారాయణం నవగ్రహ మండపారాధన నిర్వహించారు. సాయంత్రం సహస్రనామార్చన అనంతరం రాజరాజేశ్వరి దేవి అలంకారంలో ముత్యాలమ్మ సింహ వాహనంపై కొలువదిరి భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా సింహాద్రి మనోహర్ శెట్టి కుటుంబం బత్తిన శ్రీనివాసులు కుటుంబాలు వ్యవహరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో కె నవీన్ కుమార్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

శ్రీచెంగాళమ్మకు
పరమేశ్వరి అలంకారం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి శరన్నవ రాత్రులలో భాగంగా శ్రీ పరమేశ్వరి అలంకారంతో భక్తులకు సోమవారం రాత్రి దర్శనమిచ్చింది. అలంకారానికి ఉభయకర్తలుగా చెన్నైకి చెందిన శింగన ఓబులురెడ్డి, పద్మజారెడ్డి దంపతులు వ్యవహరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీ డ్యాన్స్ అకాడమీ వారి భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శన, శ్రీ నటరాజ్ డ్యాన్స్ అకాడమీ వారి భరత నాట్య ప్రదర్శనలు అలరించాయి. పరమేశ్వరి అలంకార శోభితురాలైన అమ్మణ్ణిని భక్తులు పెద్దసంఖ్యలో దర్శించుకున్నారు. అలాగే శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారికి శ్రీ పార్వతీదేవి అలంకారం చేశారు. భైరి బాబురెడ్డి, సురేఖ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

భగవంతుని బ్రహ్మోత్సవాలకు
నేడు అంకురార్పణతో శ్రీకారం

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. తిరుమలేశునికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా నేడు(మంగళవారం) రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుడతారు. రేపు బుధవారం రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై చివరగా అక్టోబర్ 2వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. నేటి సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న

వసంతమండపానికి ఛత్రచామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమనున్న సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు. నవధాన్యాలతో అంకురార్పణం జరుగుతుంది..

-రేపు ధ్వజారోహణం:

వైఖానస ఆగమశాస్త్రంగా గరుడకేతన ప్రతిష్ట, కంకణధారణ, శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్పస్వామి సమక్షంలో ఆలయ అర్చకులు, జీయ్యంగార్లు, వేదపండితులు వేదమంత్రోచ్చరణల మధ్య మంగళవాయిద్యాలు మోగుతుండగా బంగారు ధ్వజస్తంభంపై గరుడధ్వజాన్ని ఎగురవేస్తారు.

రేపు తిరుమలకు
ఉపరాష్ట్రపతి, సిఎం

తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజులపాటు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేదందుకు బుధవారం సాయంత్రం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వస్తున్నారు. అలాగే ఆనవాయితీ ప్రకారం సంప్రదాయంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు సిఎం చంద్రబాబునాయుడు రేపు తిరుమలకు చేరుకుంటూన్నారు. వీరితోబాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తుండటంతో తిరుమల,తిరుపతిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇద్దరు ప్రముఖులు రేపు,ఎల్లుండి తిరుమలలోనే ఉండటనుండటంతో భద్రతపై సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్త కలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి కమిషనర్ మౌర్యతో కలసి భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలుపై సమీక్షించారు.

నిర్లక్ష్యం వహించకుండా సమస్యలు పరిష్కారం
- కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి సమస్యను నిర్లక్ష్యం లేకుండా గడువులోపు పరిష్కరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని నూతన సమావేశభవనంలో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు విజయలక్ష్మీ, కుసుమకుమారిలు హాజరై ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అధికారులు సమస్యలపై అదిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధిష్ట కాలపరిమితిలోపు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

న్యాయం చేయకుంటే పెట్రోల్‌తో కాల్చుకుంటాం

కలెక్టరేట్‌లో ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం - అడ్డుకున్న వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: తమ కుటుంబానికి న్యాయం చేయకుంటే ఇక్కడే పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యలు చేసుకుంటామని చిత్తూరు జిల్లా పెద్దపంజాణి మండలం కోగలూరు పొట్టగానిపల్లి గ్రామంకు చెందిన ఓ కుటుంబం సోమవారం కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. కలెక్టర్ సుమిత్‌కుమార్ నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులను కలిసి అమితుమీ తేల్చుకోవాలని నిర్ణయించిన ఆ కుటుంబం కలెక్టరేట్‌కు ఒక క్యానులో పెట్రోల్ పోసుకుని వచ్చారు. ఈ విషయంను గమనించిన వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్ ఆ కుటుంబం ఆత్మహత్యాయత్నంను అడ్డుకుని వారి సమస్య విని వారికి కలెక్టర్ సుమిత్‌కుమార్ వద్దకు తీసుకెళ్ళారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ శనివారం రోజు మళ్ళీ రావాలని ఆ రోజు మండల రెవెన్యూ అధికారులను పిలిచి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఆ కుటుంబం సంతృప్తిగా వెనుతిరిగింది. పెద్దపంజాణి మండలం కోగలూరు పొట్టగానిపల్లి గ్రామంలో తమ కుటుంబానికి కొంత భూమి వుందని ఈ భూమి రెవెన్యూ రికార్డుల్లో తమ పూర్వికుల పేరిట వున్నప్పటికీ కల్లుపల్లి గ్రామంకు చెందిన ఒక వ్యక్తి తమ భూమిపై పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకున్నాడని, ఈ విషయంపై పలుమార్లు రెవెన్యూ అధికారులను కలిసి విన్నవించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ క్రమంలో తమ భూములు ఆక్రమించుకున్న వ్యక్తి తమ కుటుంబ సభ్యులపై ఇప్పటికే రెండు సార్లు తప్పుడు క్రిమినల్ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. తమకు న్యాయం చేయాలని ఇది వరకు కలెక్టర్‌ను కలిసి రెండు సార్లు విన్నవించుకున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఈ పరిస్థితుల్లో తమకు న్యాయం జరుగాలని లేకుంటే కలెక్టరేట్‌లోనే ఆత్మహత్య చేసుకోవాలని కుటుంబం మొత్తం కలిసి వచ్చిందన్నారు. అయితే కలెక్టర్ స్పందించి సమస్యను శనివారం పరిష్కరిస్తామని చెప్పారన్నారు.

కలెక్టరేట్‌లో ఆత్మహత్యాయత్నంకు పాల్పడుతున్న పెద్దపంజాణి మండలానికి చెందిన రైతు కుటుంబం.

శివయ్య పాలకమండలిలో సభ్యుల నియామకంపై ఉత్కంఠత

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పదవిని జనసేన పార్టీకి చెందిన కొట్టే సాయి ప్రసాద్‌కు వరించింది. అయితే ఈ పదవిని తెలుగుదేశం పార్టీలో తమకు అండగా, తోడుగా పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి నడచిన మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడుకే అని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పలుమార్లు బహిరంగ సభలో కూడా ప్రకటించారు. అయితే కూటమిలో వివిధ సమీకరణలు సర్దుబాట్లుతో జనసేన పార్టీ నాయకుడు విజయవాడను కోరారు.అయితే శ్రీశైలంను బిజెపికి ఇవ్వటంతో విజయవాడను జనసేనకు కట్టబెడితే అధికార తెలుగుదేశం పార్టీ పరిస్థితి ఏమిటనే చర్చల్లో భాగంగా జనసేనకు శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల చైర్మెన్ పదవిని అప్పగించారు. అయితే ధర్మకర్తల మండలి సభ్యులు ఎవరన్నది ఓ కొలిక్కి రావటం లేదు. అయితే శ్రీకాళహస్తిలో ఎవరికి వారు వారి ఇష్టం వచ్చినట్లు ప్రకటించుకుంటున్నారు. సోషల్ మీడియాలో పోస్టింగ్‌లతో జనాన్ని తికమక చేస్తున్నారనే విమర్శలు బాహాటంగా ఉంది.

మరో నాలుగైదు రోజులకు కానీ ఓ కొలిక్కి రాదు.

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి పగ్గాలను జనసేనకు కట్టబెట్టడంతో దేశం వర్గాలు తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారు. లోలోపల కుములుతున్నారు. పార్టీ కోసం పాటు పడిన వారికే పదవులంటూ చివరకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రకటించిన వారికి మొండి చేయి లభించింది. దాంతో సభ్యులపై శ్రద్ద కొరవడింది. అయితే ఇక్కడి ఆలయానికి సభ్యులను రాష్ట్ర నలుమూలల నుంచి నియమించుటకు పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. దాంతో ఒక వేళ 18 మంది సభ్యులుంటే సగం మహిళలకు రిజర్వ్ చేయబడుతుంది. దాంతో మిగిలిన తొమ్మిది మందిలో ఎవరికి అవకాశం వస్తుందనే ఉత్కంఠత చోటు చేసుకుంది. అయితే ఇక్కడ ఆశావహులు అధిక సంఖ్యలో ఉన్నారు. వివిధ సామాజిక వర్గాల నుంచి వత్తిడి పెరుగుతుంది. కానీ శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి ఏం నిర్ణయం తీసుకుంటారన్నది చర్చనీయాంశంగా మారింది. ఉన్న ఒకే ఒక్క అవకాశం పార్టీలో ఆశావహులకు సంతృప్తి పరచటానికి శ్రీకాళహస్తీశ్వరాలయం. అదే అవకాశం చేజారినపుడు ఏం చేస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. అయితే మరో నాలుగు ఐదు రోజులకు గాని 'సభ్యుల నియాకం' తేలే పరిస్థితి లేదు. అయితే ఉహాగానాలు ఆకాశానంటుతున్నాయి. ఒక్క శ్రీకాళహస్తీశ్వరాలయమే కాదు. రాష్ట్రంలోని ఆరు దేవాలయాలకు చైర్మెన్లను ప్రకటించారు.కానీ సభ్యుల నిర్ణయం కొలిక్కి రావటంలేదు.దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

ఎస్వీయూకు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు

తిరుపతి విద్య, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటైన అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, పార్టనర్‌షిప్స్ ఫర్ యాక్సిలరేటెడ్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ కార్యక్రమం కింద సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం నుంచి ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎస్వీయూకు దక్కింది. ఈ సందర్భంగా సోమవారం వీసీ అప్పారావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ద్వారా ఇన్నోవేషన్స్ ఇన్ హెల్త్ అండ్ మెడికల్ టెక్నాలజీస్ సస్టైనబుల్ హెల్త్ ఫర్ రెసిలెంట్ ఫ్యూచర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం హబ్గా ఎస్వీయూ స్పోక్ సంస్థలలో ఒకటిగా పరిశోధనలు చేస్తుందన్నారు.ఈ ప్రాజెక్ట్ కేటగిరీ కిందకు వస్తుందని,దీనికి ఐదు సంవత్సరాలు ఆర్థిక మద్దతు ఉంటుందని అన్నారు.ఈ నెట్వర్క్‌లో భాగంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం హబ్ నుండి ఆరు స్పోక్లతో రూ.115 కోట్లలు మంజూరు చేయబడిందన్నారు.అందులో ఒకటైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఆరోగ్యం,వైద్యం, సాంకేతిక పరిజ్ఞానాలలో పరిశోధనలను బలోపేతం చేయడానికి రూ.13.94 కోట్లతో పాటు మరో కోటి రూపాయలు ఓవర్ హెడ్ లు గా మంజూరు చేయబడిందని అన్నారు.ఎస్వీయూ నుంచి ఈ ప్రాజెక్టులో ఆచార్యులు బయోకెమిస్ట్రీ విభాగం బాలజీ, ఓవీఎస్ రెడ్డి, జంతుశాస్త్ర విభాగం ఎం రాజశేఖర్,వైరాలజీ విభాగం హేమ, నరసింహ,మోకానికల్ విభాగం ప్రొఫెసర్ దివాకర్‌రెడ్డి,హేమ, రసాయన శాస్త్ర విభాగం నుంచి మాధవి, బయోటెక్నాలజీ విభాగం నుంచి కేవీ సరిత ఎంపికయ్యారు.ఈ కార్యక్రమం ద్వారా విశ్వవిద్యాలయం పరిశోధన సామర్థం, మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు గణనీయమైన మెరుగుదలను చూస్తాయని,ప్రజారోగ్యానికి సాంకేతిక పరిజ్ఞానం తోడ్పడుతుందని రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు తెలిపారు.ఈ ప్రాజెక్టు ద్వారా అధునాతన ఔషధ పంపిణీ విధానాలు,మానవ అనుకూల సాంకేతికత అభివృద్ధిపై పని చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.ఇవి సామాజికంగా పెద్ద ప్రభావమన్నారు.

తమిళనాడుకు తరలిపోతున్న ఆంధ్ర ఎర్రబంగారం

పాలసముద్రం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త పాలసముద్రం మండలంలోని వనదుర్గాపురం పంచాయతీ ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి గుట్టల మధ్యలో తమిళనాడు సరిహద్దు ప్రాంతంలో ఈ పంచాయతీ ఉండడంతో కొంతమంది వ్యాపారవేత్తలు క్వారీల కోసం ప్రభుత్వ అనుమతి తీసుకుని త్రవ్వకాలు జరిపి యథేచ్ఛగా తమిళనాడుకు తరలిస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇదే పంచాయతీలోని పదవి మూలలో సుమారు నూరు ఎకరాల గుట్టను నేలమట్టం చేశారు అంతటితో ఆగకుండా ఓడుపు మూల ప్రాంతంలో గత కొన్ని రోజులుగా తవ్వకాలు ప్రారంభించారు. ఇక్కడ తవ్వకాలు జరిపేవారు గత ప్రభుత్వంలో అనుమతి తీసుకుని ఈ ప్రభుత్వంలో తవ్వకాల ప్రారంభించారు ప్రభుత్వానికి గోరంత రుసుము కట్టి కొండ అంతా తవ్వుతున్నారు . ప్రభుత్వ అధికారుల కన్నుగప్పి వీరు తరలించే గ్రావెల్ బరువుకు ప్రభుత్వానికి రుసుము కట్టే బరువుకి ఏమాత్రం పొంతన ఉండదు. దీనిని పసికట్టిన పత్రికా విలేకరులు ప్రాణానికి తెగించి గ్రావెల్ క్వారీ వద్దకు వెళ్లి ఫోటోలు తీసి వార్తలు పదేపదే రాయడంతో మండల స్థాయి అధికారులలో కదలిక వచ్చి స్థానిక ఎస్సై చిన్న రెడ్డప్ప , తాసిల్దార్ అరుణకుమారి ఇద్దరు కలిసి వాహనాలను తనిఖీ చేయగా ఒక బిల్లు వేసి పదుల సంఖ్యలో వాహనాలు నడపడాన్ని గుర్తించి అలాంటి వాహనాలను సీజ్ చేశారు. సీజ్ చేసిన వాహనాలకు ప్రభుత్వానికి జరిమానా కట్టినా వీరిలో ఏమాత్రం మార్పు రాక మరలా అక్రమ రవాణా చేస్తున్నారు. అధికారులు తనిఖీ చేయడానికి వస్తారని తెలియగానే ఆరోజు త్రవ్వకాలు ఆపేస్తారు. మరల మరచటి రోజు నుండి యధా ప్రకారం ప్రారంభిస్తారు. అక్రమ గ్రావెల్ తవ్వకాల నిలుపుదలకు శాశ్వత పరిష్కార దిశగా మండల ప్రజలు సిపిఐ నాయకులకు విన్నవించారు. ప్రజల విన్నపం మేరకు సోమవారం సుమారు 200 మంది సిపిఐ నాయకులు మరియు మండల ప్రజలు సంయుక్తంగా గ్రావెల్ క్వారీ వద్ద ధర్నా నిర్వహించారు. క్వారీ యజమాని ఇంతటితో ఆపకపోతే 25వ తారీఖున కలెక్టరేట్ ముందు భారీ స్థాయిలో ధర్నా ఉంటుందని హెచ్చరించారు. మండలంలో ఇంత జరుగుతున్న మైన్స్ వారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి ఆంధ్ర ఎర్ర బంగారాన్ని కాపాడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాజేంద్రన్ , సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు గంగాధర నెల్లూరు నియోజకవర్గం సిపిఐ పార్టీ అధ్యక్షురాలు జయ కుమారి, సిపిఐ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.

గ్రావెల్ క్వారీ వద్ద సిపిఐ నాయకుల ధర్నా

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

కుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటానికి కుప్పంలో బిజెపి ఇన్‌చార్జ్, రెస్కో డైరెక్టర్ తులసినాథ్ ఆధ్వర్యంలో కూటమి నేతలు పాలాభిషేకం నిర్వహించారు. కేంద్రం జిఎస్టీ 2.0ను సోమవారం నుంచి అమలు చేయడంతో స్థానిక బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున బాణ సంచా కాలా ్చరు. జిఎస్టీ తగ్గింపుతో పేద కుటుంబాలకు వివిధ రకాల వస్తువులపై వ్యయభారం తగ్గుతుందన్నారు. కార్యక్ర మంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, రెస్కో ఛైర్మన్ ప్రతాప్‌కుమార్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, రెస్కో డైరెక్టర్ అమీర్, ఉదయ్‌కుమార్, జనసేన కోఆర్డినేటర్ నరేష్, ఎఎంసి డైరెక్టర్ వడివేలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : ఎఎంసి ఛైర్మన్

కుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కుప్పం ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు పేర్కొన్నారు. సోమవారం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక చంద్రన్న మార్కెట్‌యార్డ్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మొక్కల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించడంతో పాటు పర్యావరణాన్ని కాపాడేందుకు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి హరినాథ్, ఎఎంసి డైరెక్టర్ తులసి, ట్రేడర్ చంద్ర, రైతులు పాల్గొన్నారు.

తెదేపా నేతలచే హంద్రీ-నీవా కాలువ..చెరువుల పరిశీలన

శాంతిపురం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఆదేశాలతో మండల టిడిపి నేతలు, కార్యకర్తలు సోమవారం మండలంలోని హంద్రీ-నీవా కాలువ, పలు చెరువులను పరిశీలించారు. సి.బండపల్లి నుంచి నిమ్మనపల్లి వరకు రెండు రోజుల పాటు కార్యక్ర మం చేపడ్తామని టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్ నాయుడు తెలిపారు. పలుచోట్ల చెరువులకు నీరు చేరకపోవడానికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని రైతులు పేర్కొనడంతో, పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రభుత్వ విప్ కంచర్లకు అందిస్తామన్నారు. నేతలు జనార్ధనరెడ్డి, మణి, ఎల్.జయరాంరెడ్డి, చంద్ర, గిరి, బసవరాజు, చలపతి, ఉయ్యాలజయరాంరెడ్డి,అనసూయ,సింగిరి శ్రీనివాసులు, గోవిందరాజులు,రాజే ంద్ర,మురళి పాల్గొన్నారు.

మనుకూరమ్మ సేవలో గువ్వల రమేష్‌రెడ్డి

చౌడేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని పెద్దయల్లకుంట్ల పంచా యతీ పరిధిలోగల మనుకూర మ్మను తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి)దర్శించుకొన్నాడు. ఊటూరు, చిప్పిలివారిపల్లి గ్రామస్తులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దివ్యదర్శనం గావించారు. చిప్పిలివారిపల్లి నుంచి ఆలయం వరకు రోడ్డు వసతి లేదనీ, అమ్మ వారి ఆయానికి వెళ్ళాలంటే యేళ్ళ తరబడి ఇబ్బందులు పడుతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే స్పందించిన గువ్వల రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతామని హామీ ఇచ్చారు. బోయకొండ సుబ్బు, అర్జున్‌రాయల్, గిరినాయుడు, పవన్, ముని, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరిగా శ్రీ రామలింగ చౌడేశ్వరి అమ్మవారు

సదుం సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సదుం మండలంలో సోమవారం నుంచి దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనాయి .ఇందులో భాగంగా జాండ్రపేటలోని శ్రీశ్రీశ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని, వారణాసి వీధిలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆల యంలో అమ్మవారిని, బురగమంద పంచాయతీ పచార్మాకుల పల్లిలోని శ్రీ శ్రీ గంగాపురంఅమ్మ వారి ఆలయంలో అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మవారికి ఉదయం ప్రత్యేక సుగంధ ద్రవ్యాలతో అభిషేకా లు నిర్వహించారు. అనంతరం విశేషంగా అలంకరించారు. ఈ సం దర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహిం చారు. భక్తులకు తీర్థప్రసాదాలు వినియోగించారు.

అధికారులు ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

చౌడేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

అధికారులు ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తేదేపా మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి(చిట్టి) అన్నారు. స్థానిక పరిపాలనా భవనంలో జరుగుతున్న పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సమీక్షించారు. సమస్యలతో ప్రజలు కార్యాలయానికి వస్తే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, రెవిన్యూ సమస్యలను దగ్గరుండి ఆయా అధికారులతో చర్చించి పరిష్కరించారు. తహశీల్దార్ పార్వతి, ఇన్‌ఛార్జి ఎంపిడిఓ అహమ్మద్, బోయకొండ సుబ్బు, అర్జున్‌రాయల్, పవన్, గిరినాయుడు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికకు నరకం చూపిస్తున్న శాడిస్టు భర్త

పలమనేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

మైనర్ బాలికను పెళ్ళి చేసుకొని నరకం చూపిస్తున్న శాడిస్టు భర్తపై బాలికతో పాటు ఆమె తల్లి దండ్రులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బైరెడ్డిపల్లె మండలం మిట్టపల్లెకు చెందిన సంపంగి కుమారుడు శివాజీ కోట్రేపల్లెకు చెందిన ప్రకాష్ కుమార్తె శిరీషను మాయ మాటలు చెప్పి నాలుగేళ్ళ క్రితం రహస్యంగా వివాహం చేసుకున్నాడు. ఐతే కట్నం తేవాలని తనభర్త తనను వేధించి రక్త గాయాలతో చిత్ర హింసలు పెడుతున్నాడని శారీరకంగా మానసికంగా వేధిస్తున్నాడని శిరీష, ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిరీష మాట్లాడుతూ తనకు ఇంటర్‌లో 100/900 మార్కులు వచ్చాయని, బాగా చదవుకొని ఉద్యోగం చేయాలని భావించిన తన జీవితం తారుమారైందని తనకు న్యాయం చేయాలని విన్నవించింది. బైరెడ్డిపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చందన అలంకరణతో ముత్యాలమ్మ

బంగారుపాళ్యం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం చందన అలంకరణతో ముత్యాలమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. ఉదయం ఆలయ అర్చకులు మురళీగోకుల్ మూలవిరాట్ అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వివిధ పుష్పాలు, విద్యుత్ దీపాలతో పాటు చందనంతో అమ్మవారిని అర్చకులు అలంకరించారు. ఈ ఉత్సవానికి ఉభయదారులుగా ఊటువంకకు చెందిన దామోదరం, లలిత దంపతులు వ్యవహరించారు. చందన అలంకరణతో దర్శనమిచ్చిన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఛైర్మన్ ఎంబి కుమార్‌రాజా, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎంబి కృష్ణమూర్తి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గుడిపాల, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్రమోడి జన్మదిన పక్షోత్సవాల్లో భాగంగా గాంధీ జయంతి రోజైన అక్టోబర్ 2వ తేదీ వరకు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా, మాజీ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు సోమనాధ్‌గౌడ్ పేర్కొన్నారు. బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం బిజెపి, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో మండల మాజీ బిజెపి అధ్యక్షుడు సోమనాధ్‌గౌడ్‌తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు బండి సోమనాథ్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు సెల్వం, నాయకులు మస్తాన్, గోపి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి

సదుం సెప్టెంబర్ 22 ప్రభాత వార్త

ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని పరిశుభ్రత ఎంపీడీవో రాధా రాణి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. గృహ, మరుగుదొడ్ల నిర్మాణాలపై ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె సోమవారం సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణాలకు ఖి బిల్లులు సకాలంలో మంజూరు అవుతున్నట్లు, లబ్దిదారులు మంజూరు అయిన గృహాలను పూర్తి చేయాలని హౌసింగ్ ఏఈ ప్రణయ్‌కుమార్ సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యాలు చేరుకునేలా కృషి చేస్తామన్నారు. పీఆర్ ఏఈ ఆదినారాయణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి

మండల పరిధిలోని ఎర్రాతివారిపల్లిలో ఉన్న శ్రీ సదుమమ్మ ఆలయంలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు.ఈ పూజ లలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పాల్గొన్నారు. అక్టోబర్ రెండు వరకు ఆలయంలో ఉత్సవాలు జరుగుతాయని అర్చకులు తెలిపారు.

ఉపాధ్యాయ సమస్యలకు సత్వర పరిష్కారం

- జిల్లా అధికారులను కలిసి విన్నవించిన యుటిఎఫ్ నాయకులు

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

ఉపాధ్యాయ సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా యుటిఎఫ్ నాయ కులు సోమవారం జిల్లా అధికారులకు ప్రత్యక్షంగా కలిసి విన్నవించారు. రాష్ట్ర యుటి ఎఫ్ కార్యదర్శులు జివి రమణ, ఎస్ఎస్ నాయుడులు, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి మణిగండన్‌లు సోమవారం ఖజానా, జిల్లా పరిషత్, జిల్లా విద్యాశాఖ, సర్వశిక్షాభియాన్ అధికారులను కలిశారు. జిల్లా అధికారులతో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ఎపిజిఎల్ఐ బీమాకు సంబంధించి మెచ్చురిటీ మొత్తాల మంజూరు, కొత్త బాండ్ల జారీ, నామిని మార్పు తదితర అంశాలను పక్కాగా చేపట్టాలని సూపరిటెండెంట్‌ను కలిసి విన్నవించారు. అలాగే రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షన్ జాప్యం నివారించాలని జిల్లా ఖజానా అధికారిని కలిసి విన్నవించారు. అలాగే జడ్పీ సిఇఓను యుటిఎఫ్ నాయకులు కలిసి ఉపాధ్యాయులు ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలకు సంబంధించి జమ కాకుండా వున్న మొత్తాలను జమ చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రాతినిధ్యం చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రెహెనా బేగం, రెడ్డప్పనాయుడు, పార్థసారధి, సరిత, గణేష్‌కుమార్, సుధాకర్‌నాయుడు, దాసరి మునెయ్య, శ్రీదేవి, వయ్యాల మధు, జగన్మోహన్‌రెడ్డి, సర్దార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తెగిన కాజూరు చెరువు సప్లై చానల్

నీటి నిలుపుదలకు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ అశోక్‌వినతి

చిత్తూరురూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:

చిత్తూరు నియోజకవర్గ పరిధిలో తెగిన కాజూరు చెరువు సప్లైచానల్ నీటి నిలుపుదలకు తక్షణం చర్యలు చేపట్టాలని అధికారులకు కార్పొరేటర్ అశోక్ వినతి కోరారు. సోమవారం కాజూరు చెరువు సప్లై చానల్ నుంచి వృధాగా ప్రవహిస్తున్న నీటిని కార్పొరేటర్ అశోక్ ప్రజలతో కలసి స్వయంగా పరిశీలించారు. వర్షాలు విపరీతంగా కురుస్తుండడంతో పలు కుంటలు, చెరువులు జలకళను సంతరించుకొన్నాయనీ, ఈ క్రమంలో కాజూరు చెరువు సప్లై చానల్ తెగి నీరంతా వృధాగా ప్రవహించడం బాధాకరమన్నారు. చెరువును నింపే సప్లై చానల్ తెగి పక్కదారి వెళుతున్న నీటి నిలుపుదల తక్షణం చేపట్టాలన్నారు.

జియస్టీ సంస్కరణలు చారిత్రాత్మక నిర్ణయం

చిత్తూరురూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:

ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సామాన్య, మధ్య తరగతిప్రజలకు ఊరట కలిగించే విధంగా జియస్టీ 2.0 సరళీకృతం చేసి అమలు జరిగేలా నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైనదని బిజెపి జిల్లా అధ్యక్షులు జగదీశ్వరనాయుడు, ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రధాని, ఆర్థికశాఖ మంత్రి నేతృత్వంలో జియస్టీ కౌన్సిల్ కేవలం రెండు జీయస్టీ శ్లాబులు 5%, 18 %తో నిర్ణయాలు చేయడం హర్షదాయకమని, యావత్తు ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.

శ్రీసుబ్రమణ్యస్వామి ఆలయంలో ఘనంగా సోమవారోత్సవాలు

రామకుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించి ఉత్స వం ఊరేగింపు నిర్వహించారు. ఆలయ సమీప ంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీ శనీశ్వరస్వామి, శ్రీ ఆంజనేయ, శ్రీ వినాయకస్వామి ఆలయాలతో పాటు నాగుల ముద్దమ్మ ఆలయం, నక్షత్రవనంలో భక్తులు విశేష పూజలు చేశారు. ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక పోలీసులు, ఆలయ నిర్వాహకులు చర్యలు చేపట్టారు.

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

రామకుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గ్ర ంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి పేర్కొ న్నారు. సోమవారం ఆయనవిలేకరులతో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గంలో గ్రంథాలయాల ఏర్పాటుకు 150 కోట్లు అవుతుందని అందుకు శోభ డెవలపర్స్ వారు వంద కోట్లు విరాళం ఇచ్చారన్నారు. రానున్న రెండేళ్లలో మంత్రి నారా లోకేష్ గ్రంథాలయాలకు అవసరమైన పుస్తకాలు కొనుగోలు చేసి డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటుచేస్తారన్నారు. మౌలిక వసతులు సైతం కల్పిస్తారన్నారు.

రెస్కో డైరెక్టర్ శివతేవర్‌చే పేదలకు అన్నదానం

కుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో పేదలకు సోమవారం మధా ్యహ్నం కుప్పం రెస్కో డైరెక్టర్ శివతేవర్ ఉచితంగా అన్నదానం చేశారు. పేదలకు ఓపూట అన్నదానం చేయడం తమకు ఎంతో సంతృప్తి కలిగించిందన్నారు. అనంతరం వారితో కలసి అక్కడే భోజనం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, కడ సభ్యుడు రాజ్‌కుమార్, టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేష్, కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

టువీలర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. వ్యక్తికి గాయాలు

కుప్పం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

కుప్పం – పలమనేరు జాతీయ రహదారిలో సోమవారం టువీలర్‌ను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గణేష్‌పురం – పోడూరు వద్ద ఈ సంఘటన జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన మేరకు మదనపల్లికి చెందిన ఆనంద్‌బాబు అనే వ్యక్తి కుప్పంలో నివాస ం ఉంటూ వివాహ సంబంధాలు కుదిర్చేవాడన్నారు. సోమవారం ఇతను తన టువీలర్‌లో వెళ్తుండగా వెనుకనుంచి ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అతనికి గాయాలయ్యాయి. స్థానికులు చికిత్స నిమిత్తం కుప్పం పిఇఎస్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కల్లూరు వెలసిన ఆర్యవైశ్య శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో దసరా ఉత్సవాలు సందర్భంగా మొదటి రోజు సోమవారం ఉదయం అమ్మవారికి గంగ స్వీకరణ, పంచామృత అభిషేకం, ధూపదీపనైవేద్యాలు, విశేష పూలు అలంకరణ, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరిగింది. అనంతరం భక్తాళులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఆరోగ్యమే మహా భాగ్యం: సిడిపిఓ

కల్లూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహా భాగ్యమని సిడిపిఓ వాణి శ్రీ దేవి పేర్కొన్నారు. సోమవారం పులిచెర్ల పరిధిలోని కొమ్మిరెడ్డిగారి పల్లి అంగన్‌వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్స వాలు సిడిపిఓ వాణి శ్రీ దేవి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి సహజ సిద్ధంగా లభించే ఆకుకూరలు, కాయకూరలు, మిలెట్స్, చిరుధాన్యాలు, పండ్లు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యల్లయ్య, రమ్యశ్రీ, సర్పంచ్ సుజాత, సెక్రటరీ రమేష్ బాబు, అంగన్‌వాడి కార్యకర్తలు ఉమారాణి, ప్రభావతి, నర్మద, కృష్ణకుమారి, మమత, శకుంతల, ఎఎన్ఎం శోభావతి, మునీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నేడు పలమనేరులో లోక కల్యాణ మేళా

పలమనేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

పలమనేరు మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు లోక్‌కల్యాణమేళా నిర్వహిస్తున్నట్లు కమీషనర్ రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వీధి విక్రయదారులకు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక పిఎంఎస్ 2.0 పథకంలో భాగంగా కొత్తగా ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఇప్పటికే ఈ పథకం ద్వారా మొదటి విడత రూ.10 వేలు ఉన్న మొత్తం రూ.15 వేల వరకు, రెండో విడత రూ.20 వేలు ఉన్న మొత్తం రూ. 25 వేలు వరకు, మూడవ విడత రూ.50 వేలు వరకు ఉన్న మొత్తం అదే మొత్తంతో బ్యాంకు లోన్లు మంజూరు చేయిస్తామని వివరించారు.

ఎస్పీని కలిసిన పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

నూతనంగా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడిని సోమవారం ఎస్పీ కార్యాలయంలోని ఎస్పీ ఛాంబర్‌లో పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి పోలీసు సిబ్బంది యోగ క్షేమాలను అసోసి యేషన్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని, వారి సమస్యలను సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. సిబ్బందికి ఎదైనా సమస్యలు వుంటే సత్వరం తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

ఎర్రచందనం పట్టివేత: ఒకరు అరెస్ట్

భాకరాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్నారన్న సమా చారం మేరకు రేంజ్ సిబ్బందిని అలెర్ట్ చేయగా సోమవారం తెల్లవారు జామున అనుమానిత కారు రావడం గమనించి ఆపడానికి ప్రయత్నిం చగా ఎల్లమంద భాకరాపేట రోడ్ దగ్గర కారు వదిలి పారిపోవడానికి ప్రయత్నించగా ఒకరిని పట్టుకొని పరిశీలించగా కారులో పది దుంగలు ఉన్నట్లు గుర్తించామని రేంజర్ వెంకటరమణ తెలిపారు.

బాల త్రిపురసుందరిగా కన్యకాపరమేశ్వరి

భాకరాపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

దసరా నవరాత్రులను పురస్కరించుకొని చిన్నగొట్టిగల్లు మండలకేంద్రంలో గల వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని మొదటి రోజు బాలత్రిపురసుందరి అవతారం లో అలంకరణ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు మొదటి రోజు ఉభయదారులు తలకోన బోర్డు మాజీ సభ్యులు చెరుకు మధుసూదన శెట్టి కుటుంబ సభ్యులు, మాకం హరినాథ్ శెట్టి, గౌరీ చిట్టి బాబు, చంద్రశేఖర్ గుప్త ప్రత్యేక పూజలో పాల్గొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో ఛైర్మన్ జనార్దన్ శెట్టి, తిరుపతి జిల్లా రూరల్ ఆర్య వైశ్య యువజన సంఘము అధ్యక్షులు నూనె డమరకనాథ గుప్తా, హరీష్ గుప్త, రాజు పాల్గొన్నారు

మండలంలోని సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం

పాకాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పాకాల మండల ఎంపిడిఓగా నూతన బాధ్యతలు చేపట్టిన వాసుదేవరావుని బహుజన్ సమాజ్ వాజ్ పార్టీ చంద్రగిరి అసెంబ్లీ అధ్యక్షులు పాముల జయదేవ్ సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాం క్షలు తెలియజేశారు. జయదేవ్ మాట్లాడుతూ ఎంపీడీఓ రాజకీయ పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి తమ వంతు కృషి చెయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసు, సునీల్, జగదీష్, అనిల్ తది తరులు పాల్గొన్నారు. అలాగే దామాలచెరువు పంచాయితీ పరిధిలో మోరవపల్లె గ్రామానికి మంచి నీటిని అందిస్తున్న బోరు నీటిలో పక్కనే వున్న దిబ్బ నీరు బోరు బావిలోకి ఇంకుతూ ఉండడంతో నీరు కలుషితంమై గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. పాకాల ఎంపీడీఓ వారికి విన్నవించగా వెంటనే పరిస్కరిస్తాం అని సానుకూలంగా స్పందించారన్నారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి : తాసిల్దార్

పూతలపట్టు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పూతలపట్టు మండల ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను సత్వర పరిష్కరించడపై విఆర్ఓ లు దృష్టి పెట్టాలని తాసిల్దార్ రమేష్ బాబు ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదులు పరిష్కారం ప్రజల నుండి సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తేనేపల్లి పంచాయతీలో బిజీ మిట్టూర్ గ్రామంలో దళితవాడకు చెందిన 15 మందికి పాసు పుస్తకాలు 20 సంవత్సరాలు పరిష్కారం కానివి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించి పరిష్కార మార్గం చూపుతానన్నారు. నిర్దేశించిన కాల పరిమితిలో సమస్యలపై ప్రజల నుండి అందిన అర్జీలను పరిశీలించి పక్కాగా న్యాయం చేయాలని వీఆర్వోలు సర్వేర్లు ఆయన ఆదేశించారు.

ఐదు నెలలుగా చౌక దుకాణాలలో కందిపప్పు ఇవ్వటం లేదు

పాకాల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

గత ఐదు నెలల నుంచి చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ సరఫరాలో కంది పప్పు ఇవ్వటం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చౌక డిపోల నుంచి రేషన్ పంపిణీ వ్యవస్థను జూన్ నెల మొదటి రోజు నుంచి మొదలు పెట్టినప్పటికి బియ్యం చక్కెర మాత్రమే ప్రస్తుతం పంపిణీ జరుగుతోంది. గత కొంత కాలంగా నాసిరకం పంచదార చౌక దుకాణాల ద్వారా సరఫరా ౌతున్నా దీనిపైన అధికారులు ఎవరు స్పందించకపోవడం బాధాకరం. రాభోయే అక్టోబరు నెలకు ఇప్పటికే చౌక దుకాణాలకు సరఫరా అవుతున్న నిత్యవసర సరుకులలో బియ్యం చక్కెర తప్ప కందిపప్పు సరఫరా కావటం లేదు. రేపు నెల కూడా వినియోగదారులకు కంది పప్పు పై మొండి చెయ్యి మిగలనుంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ స్పందించి నాణ్యమైన చక్కెర, కందిపప్పు పేద ప్రజలకు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి అని ప్రజలు కోరుతున్నారు.

బాలత్రిపుర సుందరిగా వైష్ణవీమాత

చౌడేపల్లి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

బాలత్రిపుర సుందరీదేవిగా స్వయంభు వైష్ణవీమాత భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో జరుగుతున్న శరవన్నవరాత్రుల సందర్భంగా ఉదయాన్నే ప్రధానా ర్చకురాలు శ

తిరుపతి డివిజన్

ఘనంగా గౌరినేని రమాదేవి పుట్టినరోజు వేడుకలు

రేణిగుంట సెప్టెంబర్ 22 ప్రభాతవార్త అమర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని పుట్టినరోజు వేడుకలు సోమవారం అమర ఆసుపత్రి నందు ఘనంగా నిర్వహించారు. ముందుగా రమాదేవి గౌరినేని చేత అమర ఆసుపత్రి చైర్మన్ వరప్రసాద్ గౌరినేని కేక్ కట్ చేయించి అందరికీ పంపిణీ చేశారు. ఆసుపత్రి వైద్యులు ఆమెను పూల బొకేలు ఇచ్చి, పూలమాలలు వేసి, శాలువలతో ఘనంగా సత్కరించారు. మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమర్ రాజా సంస్థల ఫౌండర్ చైర్మన్ గల్లా రామచంద్ర నాయుడు రమాదేవిని ఆశీర్వదించారు. అనంతరం ఆసుపత్రి వైద్యులకు, సిబ్బందికి విందు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వరుణ్, డాక్టర్ శాలిని, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అనుపమ, డాక్టర్ వెంకట శివకృష్ణ, డాక్టర్ మునికృష్ణ, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ శివపార్వతి, డాక్టర్ దివ్య, డాక్టర్ షహీర్, డాక్టర్ సరస్వతి, డాక్టర్ సురేష్, డాక్టర్ శరత్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ విజయ్, డాక్టర్ హేమ్ కుమార్, పి ఆర్ ఓ మునినాదం తదితరులు పాల్గొన్నారు.

జిఎస్టీపై డిగ్రీ కాలేజీలో సర్టిఫికెట్ కోర్సు

పుత్తూరు, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : వస్తువులు, సేవల పన్ను (జిఎస్టీ) చట్టాలు, నియమ, నిబంధనలపై స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో సర్టిఫికెట్ కోర్సు ప్రారంభమైంది. మొత్తం 40 రోజుల ఈ సర్టిఫికెట్ కోర్సు ప్రారంభ సందర్భంగా సోమవారం కాలేజీలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ జిఎస్టీ చట్టాలు, నిబంధనల సంక్లిష్టతలను అర్థం చేసుకునేందుకు ప్రత్యేక నైపుణ్యాలు అవసరమని, అందువల్ల విద్యార్థుల కోసం ఈ చట్టాలపై సర్టిఫికెట్ కోర్సు ప్రారంభించినట్లు తెలిపారు. జిఎస్టీ చట్టంలోని నూతన మార్పులు, నిరంతర అభివృద్ధి అర్థం చేసుకునేందుకు ఈ కోర్సు ఉపయోగపడుతుందన్నారు. సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేస్తే ఉద్యోగ అవకాశాలు వుంటాయన్నారు. కామర్స్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోర్సు సమన్వయకర్త డాక్టర్ జి.తిరుమలయ్య, కామర్స్ విభాగాధిపతి డాక్టర్ వి.వాసవి, అధ్యాపకులు డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ కె.శ్రీనివాసులు తదితర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

దేశమ్మ ఆలయ నూతన కార్యవర్గం నియామకం

పుత్తూరు(నగరి), సెప్టెంబరు 22 ప్రభాతవార్త : నగరి మునిసిపాలిటీలోని ప్రముఖ దేశమ్మ ఆలయ నూతన ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ ఆదేశాల మేరకు నగరి పుదుపేటకు చెందిన కె.ఆర్.మణి చైర్మన్‌గా ఎన్నిక కానున్నారు. చైర్మన్ అభ్యర్థి మణితో పాటు సభ్యులుగా ఎన్.సుశీల, ఎం.మదన్‌కుమార్, కె.సోమసుందరం, ఎం.మురళి, వి.కృష్ణారెడ్డి, కె.హేమలత, ఇ.జయంతి, పి.కస్తూరి, కె.లక్ష్మి నియమితులయ్యారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా వి.నీలకంఠను నియమించారు.

బాల త్రిపుర సుందరిగా కనకదుర్గాదేవి

విజయపురం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: మండలంలోని విజయపురం మిట్టూరులో సోమవారం శరన్నవరాత్రి దసరా ప్రారంభోత్సవంలో భాగంగా బాల త్రిపుర సుందరిగా కనకదుర్గాదేవి అలంకరణలో పూజలు నిర్వహించారు. మండలంలోని పన్నూరు ఆనందవల్లి ఇష్టకామేశ్వర స్వామి ఆలయంలో, జగన్నాథపురం శ్రీరామనామ క్షేత్రంలో దసరా ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు వందవాసి మహేశర్మ, బాల సుబ్రహ్మణ్యశర్మ, రాంప్రసాద్ శర్మ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు దేశం ఆర్థిక సహాయం

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలోని ఇద్దరు శనివారం సరదాగా ఈతకు వెళ్ళి నదిలో మునిగి మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ కుటుంబాలను ఆదుకొనుటకు స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సూచనలతో ఆర్థిక సహాయం చేయటానికి పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ సోమవారం వారి ఇళ్ళకు వెళ్ళారు. ఈతకు వెళ్ళిన ఓటేరు కాలువకు చెందిన హారూన్, కరిమారియమ్మ ఆలయం వద్ద నివాసముంటున్న గుణ కుటుంబాలను ఓదార్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ మాట్లాడుతూ వర్షాలుకురుస్తున్నాయని తల్లిదండ్రులు నదులు,చెరువులు,గుంటల వద్దకు పిల్లలు వెళ్ళకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవటం ఎంతైనా అవసరమన్నారు. సోమవారం ఆ కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున అందించారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఆర్థిక సహాయం అందిస్తారని వివరించారు. ఆయనతో పాటు తెలుగుదేశం నాయకుడు షఫీ, ఖాదర్‌బాషా, రేణుకమ్మ, అస్మత్, 9వ వార్డుకు చెందిన కరీం, 15వ వార్డుకు చెందిన కరీం, జహీర్‌అహ్మద్,గుత్తా విజయ్ పాల్గొన్నారు.

వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: పుణ్యక్షేత్రంలోని సోమవారం ఉదయం ఆలయం నుంచి ఆర్యవైశ్యసంఘానికి చెందిన ప్రముఖులు,మహిళలు,యువకులు వెంటరాగా ఉభయదారులు అమ్మవారి ఉత్సవమూర్తితో నాలుగుమాడా వీధుల్లో భారీ ఎత్తున ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంలో సంఘాధ్యక్షుడు జూలుగంటి మురళి సారథ్యంలో ఉత్సవం నిర్వహించారు. ఉభయదారులు పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముకులు జూలుగంటి రాజేష్, మోహన్, సురేంద్ర,బాలాజి, సత్య,మధు,ఊటుకూరు రమేష్, రాజశేఖర్ నాగరాజు, కె.హరి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమ రిజిస్ట్రేషన్లను అరికట్టాలి : ఆర్‌డిఓ

శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లలో రెవెన్యూ సంస్కరణలు చేపట్టినట్లు ఆర్‌డిఓభానుప్రకాష్‌రెడ్డి సోమవారం వివరించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లో అక్రమ రిజిస్ట్రేషన్,డబుల్ రిజిస్ట్రేషన్‌ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించి చాలని, అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని వివిధ శాఖల అధికారులను హెచ్చరించారు. శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్లో 118 గ్రామ కంఠాల్లోని 376.05 ఎకరాలు వెబ్‌సైట్ ద్వారా గ్రామ కంఠం దిద్దుబాటు చేసా మన్నారు. గ్రామకంఠం భూములంటే గ్రామ నివాసస్తలాలు, గ్రామ అబాది, గ్రామాల్లో నివాసం ఇల్లు,మొదలైన వాటికి ఉపయో గించే ఖాళీ స్థలం,గతంలో ప్రభుత్వ భూములు, లేదా పోరంబోకు భూములుగా పరిగణించబడేవి. అందుకే రిజిస్ట్రేషన్ చట్టం 22/ఏ ప్రకారం నిషేధ జాబితాలో చేర్చబడినట్లు తెలిపారు. జీఓ నెంబర్ 187 ప్రకారం 2015లో ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రిజిస్ట్రేషన్‌కు అనుమతించాలని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలో జిల్లా యంత్రాంగం ద్వారా విస్తృత ప్రభావం చూపే సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు.

గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

తొట్టంబేడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గిరిజనుల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేట చంద్రశేఖర్ అన్నారు. శ్రీకాళహస్తిలోని తొట్టంబేడు మండలంలో పేట బ్రదర్స్ జనసేన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో జనసేనాని పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు తొట్టంబేడు మండలం పొయ్య పంచాయితీ ఎస్టీ కాలనీలో జనసేన నాయకులు పర్యటించి, ఉండటానికి గూడులేదని కనీసం ఇక్కడ విద్యుత్ సౌకర్యం కూడలేదని వాపోయారన్నారు. వెంటనే స్పందించిన జనసేన నాయకులు విద్యుత్ అధికారులతో చర్చించి ఈ గ్రామంలో ఉన్న మూడు కుటుంబాలకు విద్యుత్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్,పట్టణ ఎంఎల్ఎ సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తొందరలో పరిష్కరి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి,మణి,గంధం శ్రీను,పసల సురేష్, భానుప్రకాష్, మహేష్, వెంకటేష్, గోపి,గురున్నాధంలు పాల్గొన్నారు.

కాళికా దేవికి ప్రత్యేకాలంకారాలు

శ్రీకాళహస్తిరూరల్,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలంలో సోమవారం వేడాం గ్రామంలో వెలసిన దక్షిణ కాళి మాత నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించుటకు కమిటి తీర్మానించింది. సోమవారం నవరాత్రి మహోత్సవాల ప్రారంభం సందర్భంగా అమ్మవారికి 'ఆనందభైరవి' అలంకారం నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రాస్వామి అలంకారాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఆలయాల్లో నవరాత్రుల శోభ

-దివ్యాలంకారాల్లో అమ్మవార్ల దర్శనం

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో ఉన్న అమ్మవారి ఆలయాల్లో సందడి చోటుచేసుకుంది. నవరాత్రి ఉత్సవాలు సోమవారం ప్రారంభం కావటంతో ఆలయాలు మహిళా భక్తులతో కిట కిట లాడాయి. ఈ మేరకు ఇఒ డి.బాపిరెడ్డి,డెప్యూటి ఇఒ ఎన్ ఆర్‌కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని, లక్ష్మయ్యలు పలుమార్లు అనుబంధ ఆలయాల్లో పర్యటించి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇక పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాల్లో దసరా శోభాయమానంగా ఏర్పాటు చేశారు. ఉదయం బజారువీధిలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య ప్రముఖులు పట్టణంలో ఊరేగింపు జరిపారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసి దుర్గాదేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు వేకువ జామునుంచే ప్రారంభమయ్యాయి. ఉదయం ఆలయం నుంచి కలశాన్ని ఆలయాధికారులు తీసుకొని కొండపైకి వెళ్ళారు. ఇక్కడ ఈ సారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు చర్యలు తీసుకున్నారు. కలశాలతో పాటు ఉభయదారులు కాసరం బాలాజి పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఆలంకారాలు:

ప్రతి ఏడాది అంగరంగవైభంగా నిర్వహించే ఉత్సవాల్లో ఒక్కొక్కరోజు ఒక్కొ అలంకారంలో అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తుంటారు. ఇందులో భాగంగా దసరా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు భాగంగా భాస్కరపేటలోని రాజరాజేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. కాగా పట్టణంలోని బజారువీధిలోని శ్రీ కన్యకారపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో చైర్మెన్ జూలుగంటి మురళీకృష్ణ, ఉప్పువీధి ఆలయంలో అధ్యక్షులు సారధ్యంలో గ్రామోత్సవం నిర్వహించారు. అలాగేఆలయం వద్ద జెండా ప్రతిష్ట జరిపారు. ఈ కార్యక్రమాలకు బజారువీధిలోని వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో గ్రామోత్సవంలో ఉభయ దారులు బింగమళ్ళ సురేష్ వారి కుటుంబసభ్యులు హాజరయ్యారు. పొట్టి భాస్కర్, పొట్టి హరీష్‌లు వెంటరాగా సంఘ ప్రముఖులు జూలుగంటి రాజేష్, ఉపాధ్యక్షుడు వూటుకూరు రమేష్‌బాబు, గౌరవాధ్యక్షుడు సురేంద్ర,చీదేళ్ళ లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో చాముండేశ్వరిదేవి

తిరుపతిరూరల్,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రులలో భాగంగా మొదటి రోజు శ్రీశక్తి చాముండేశ్వరి దేవి బాలత్రిపురసుందరీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరుపతిరూరల్ తుమ్ములగుంట క్రాస్, ఎల్ఎస్ నగర్‌లో వెలసిన చాముండేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అలంకారము, హోమం నిర్వహించారు. ఉభయదారులు ప్రొపెసర్ సిహెచ్. గీతాసాగర్, కె. పూర్ణశ్రీ, పి.వరప్రసాద్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేసారు. ఉభయదారులకు ఆలయధర్మకర్త బిరుదాల భాస్కర్‌రెడ్డి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, అమ్మవారికి చీరతో పాటు అమ్మవారికి తీర్థప్రసాదాలు అందజేసారు.

సభ్యత్వ నమోదులో ఏపిఎన్‌జిజిఓ అడ్‌హక్ కమిటీ

చంద్రగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : ఏపిఎన్‌జిజిఓ అసోసియేషన్ ఎన్నికలు సమీపిస్తుండటంతో అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, తదితర ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులను కలిసి సభ్యత్వ నమోదుపై అవగాహన కల్పించడంతో, సభ్యత్వం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్‌హక్ కమిటీ చైర్మన్ ఎస్.సురేష్‌బాబు, కన్వీనర్ సి.రఘు, ఏపిఎన్‌జిజిఓ చంద్రగిరి తాలూకా అధ్యక్షుడు ఈశ్వరయ్య, కార్యదర్శి ఎస్.స్వర్ణలత, సభ్యులు పాల్గొన్నారు.

బాలత్రిపురసుందరి అలంకరణలో విరూపాక్షమ్మ

రామచంద్రాపురం , సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: బాలత్రిపుర సుందరి అలంకరణలో విరూపాక్షమ్మ సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు శ్రీరాములు స్వామి అమ్మవారికి వివిధ రకాల సుగంధభరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం నూతన వస్త్రాలు ధరింపజేసి, పలురకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. సి.రామాపురం గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు.

శ్రీశక్తి పీఠంలో దేవినవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ

రామచంద్రాపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త: రాయలచెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీశక్తి పీఠంలో సోమవారం భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ గావించారు. కుర్తాళం పీఠాధిపతి శ్రీసిద్ధేశ్వరనంద మహాభారతి స్వామి ఆధ్వర్యంలో పీఠాదేశ్వరి రమ్యానందభారతి అమ్మవారికి వివిధ సుగంధ భరిత పరిమళ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. పట్టువస్త్రాలు వివిధ రకాల సుగంధభరిత పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

పల్లినేనికి లంకెళ్ళ లలిత నివాళి

చంద్రగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: డిసిఎంఎస్ జిల్లా అధ్యక్షుడు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు దివంగత పల్లినేని సుబ్రమణ్యం నాయుడు చిత్ర పటానికి టిడిపి మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు లంకెళ్ళ లలిత పూల మాలవేసి నివాళులర్పించారు. పులివర్తి మృతి చెందిన రోజున అందుబాటు లేక పోవడంతో సోమవారం మండల తెలుగు మహిళ నాయకులతో కలసి ఆమె పనపాకంలోని పల్లినేని నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైఎస్ఆర్‌టియుసిని మరింత బలోపేతం చేస్తాం

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: వైఎస్ ఆర్‌టియు సి (చిత్తూరు, నెల్లూరు, కడప) జిల్లాల జోనల్ ఇంచార్జిగా రెండవసారి నన్ను నియమించిన మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి, అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి, చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి, యువజన విభాగం రాష్ట్ర నాయకులు భూమన అభినయ్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పూనూరు గౌతమ్‌రెడ్డిలకు నా హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపు తున్నట్లు వైఎస్ఆర్ టియుసి జోనల్ ఇంచార్జ్ నారపరెడ్డి రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపులను మరింతగా కార్మికుల వద్దకు తీసుకోని వెళ్లి కూటమి ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తామని తెలిపారు.

తైక్వాండో కోచ్ మాస్టర్‌ను సత్కరించిన బీజేపీ నాయకులు

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: కేంద్ర మంత్రిత్వ శాఖ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ వారి ప్రతిష్టాత్మక సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు2025ను అందుకున్న టీటీడీ పాఠశాలల తైక్వాండో క్వాండో కోచ్ మాస్టర్ కె.గోపి నాయుడును బీజేపీ సీనియర్ నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా మాస్టర్ గోపి నాయుడు టీటీడీ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న తైక్వాండో శిక్షణ, విద్యార్థులు సాధించిన విజయాలను గోపినాథ్ రెడ్డికి వివరించారు. అనంతరం క్రీడల్లో గోపీనాయుడు సేవలకు గుర్తింపుగా అందుకున్న ఖిసుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు2025ను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లారపు రవి ప్రసాద్ తొండమనాటి సుబ్రహ్మణ్యంరెడ్డి, పురోహితుడు ఆదిగురు స్వామి రంగస్థలం ప్రతినిధులు కొట్టే సుబ్రహ్మణ్యంరెడ్డి,మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

సొంత వైద్యం ఆరోగ్యానికి ప్రమాదకరం

రేణిగుంట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: వైద్యులను సంప్రదించకుండా సొంత వైద్యం ఆరోగ్యానికి ప్రమాదకరమని శ్రీ బాలాజీ మెడికల్ కాలేజీ ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్ డీన్ డాక్టర్ శివానందం ఎం. దొడ్డమణి, సూపరింటెండెంట్ డాక్టర్ వీరాస్వామి సంయుక్తంగా అన్నారు. రేణిగుంట విమానాశ్రయం వెళ్లే మార్గంలోని శ్రీ బాలాజీ మెడికల్ కళాశాల ఆసుపత్రి రీసెర్చ్ సెంటర్ నందు సోమవారం ఔషధ భద్రతపై ప్రాయోజిత నడక (వాక్ థాన్)కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శివానందం, డాక్టర్ వీరస్వామి సంయుక్తంగా మాట్లాడుతూ ఔషధాల వల్ల కొన్ని దుష్ప్రభావాలు ఉంటాయ న్నారు. ఎట్టి పరిస్థితుల్లో సొంత వైద్యం చేయించుకోకూడదని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవ్, జేఈవో డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, వైద్యులు, అధ్యాపకులు, నర్సులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూలో పెయింటింగ్‌పై వర్కషాపు

తిరుపతి విద్య, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: తిరుపతి రిజనల్ సెంటర్ ఇందిరా గాంధి నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్, జాతీయ సంస్కృత వర్సిటీ సంయుక్త ఆధవ్వర్యంలో డ్రాయింగ్,పెయింటిగ్‌పై వర్కషాప్ వర్సిటీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వెంకటేశ్వరావు ముఖ్యఅతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ సేవా స్ఫూర్తిని పెంపొందించడం, కళల ద్వారా అభివృద్ధి చెందిన భారతదేశాన్ని ఊహించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ డీన్లు, అధ్యాపకులు, ఐజీఎన్సీఏ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కేటీవీ రాఘవన్, అధ్యాపకులు,సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులూ హాజరుకండి

తిరుపతి విద్య, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మోగా డీఎస్సీ 2025లో ఎంపికైన ఉపాధ్యాయులందరూ సెప్టెంబర్ 24వ తేది ఉదయం తిరుపతి నగరంలోని రేణిగుంట రోడ్డులోగల చదలవాడ ఇంజనీరింగ్ కాలేజీ నందు తప్పనిసరిగా హాజరు కావాలని డీఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఫోటోతో పాటు ఐడీ కార్డులు,కాల్‌లర్లతో చదలవడ ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోవాలని,ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలియజేశారు.

వ్యవసాయ వర్సిటీలో వ్యక్తిత్వ వికాస శిక్షణ

తిరుపతి విద్య, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల నందు బిఎస్సి అగ్రి విద్యార్థినీ విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు వ్యక్తిత్వ వికాసం పై వారం రోజుల శిక్షణ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం రెడ్డిశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మెరుగైన ఉద్యోగ అవకాశాలను పొందడానికి అక్కడ మీకు సిలబస్ తో పాటు మెరుగైన కమ్యూనికేషన్ స్కిల్స్,వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఇంచార్జ్ డాక్టర్ డి సుబ్రహ్మణ్యం, కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇన్చార్జ్ డాక్టర్ కే హరిప్రసాద్ పాల్గొన్నారు.

పచ్చని పల్లెల్లో బాంబుల మోత వద్దు

-క్రషర్ ఏర్పాటును నిరసిస్తూ బ్రాహ్మణపల్లి వాసుల వినతి

కేవీబీ పురం, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: ఉన్న క్రషర్‌తోనే తిప్పలు పడుతుంటే అధికారులు మరో క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తారని, పచ్చని పల్లెల్లో బాంబులు మోతలు ఆపాలని కోరుతూ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కుటుంబాలు కేవీబీ పురం తహసీల్దార్ రోశయ్యకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే పెరిందేశం రెవెన్యూలో ఉన్న వీజే క్వారీ, క్రషర్ బ్రాహ్మణపల్లి గ్రామానికి అతి సమీపంలో ఉన్నందున తాము నానా తిప్పలు పడడంతో పాటు చెరువులు, కాలువలు, పంట పొలాలు, తాగునీరు కూడా కలుషితమై జీవాలు సైతం అంతుచిక్కని రోగాలతో మృత్యువాత పడుతున్నాయని వాపోతున్నారు. అధికారులు ఆ క్రషర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వవద్దని ప్రాధేయపడ్డారు. తమను కాదని అనుమతులు ఇస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

భక్తి శ్రద్ధలతో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

పుత్తూరు రూరల్, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం, మండల పరిధిలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. పట్టనంలోని రైల్వేస్టేషన్ సమీపం ఆవరణలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయంలో మానసాదేవి అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణ, ఉభయ దాతలుగా సి.వి.ప్రసాద్‌వర్మ, కృష్ణకుమారి దంపతులుగా వ్యవహరించారు. గ్రామదేవత ఆరేటమ్మ తపస్సు కామాక్షిదేవి అలంకరణ ఉభయ దాతగా పుత్తూరు ఆరేటమ్మ కాలనీకి చెందిన ఎల్.మునిరత్నం నాయుడు, సుధారాణి దంపతులు పాల్గొన్నారు. భక్తులు అమ్మవార్లకు మంగళ హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారులను గుర్తించండి

కలశ స్థాపనతో శరన్నవ రాత్రులు ప్రారంభం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి దేవస్థానంలో కలశ స్థాపనతో శరన్నవరాత్రులను సోమవారం ప్రారంభించారు. అమ్మణ్ణికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు చేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చరణలతో కలశ స్థాపనను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కాళంగినది తీరానికి వెళ్లి అక్కడి నుంచి నది జలాలను తీసుకొచ్చి కలశాలలో నింపి పూజలు ప్రారంభించారు. అనంతరం ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్నలక్ష్మి ఈ ఉత్సవాల్లో భాగంగా అమ్మణ్ణి సన్నిధిలో అమ్మణ్ణి పాదాల వద్ద పెట్టి అఖండ జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా అమ్మణ్ణి శరన్నవరాత్రులలో భాగంగా చండీయాగాన్ని నిర్వహించారు. పి.నాగేశ్వరరావు, రాధా దంపతులు చండీ యాగానికి ఉభయకర్తలుగా వ్యవహరించారు. శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి దేవస్థానంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి నెల్లూరుకు చెందిన బట్టేపాటి శ్రీనివాసులురెడ్డి రూ.50 వేలు నగదును అందజేశారు.

సాంప్రదాయబద్ధంగా సారె సమర్పణ :

శరన్నవ రాత్రులలో భాగంగా అమ్మణ్ణికి సాంప్రదాయబద్ధంగా తీసుకొచ్చే సారెలో భాగంగా అమ్మవారి పుట్టినిల్లయిన గొల్లల మొలువు గ్రామం నుంచి సారెను మేళతాళాలతో బాణాసంచా వేడుకలతో అత్యంత ఘనంగా తీసుకొచ్చి అమ్మణ్ణికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేనాటి సురేష్‌రెడ్డి, వేనాటి సతీష్‌రెడ్డి, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి

వెంకటగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి కలిశారు. ఇటీవలే ఎమ్మెల్సీ వైసీపీ నుండి తెలుగుదేశంలో చేరారు. మంత్రి లోకేష్‌తో పలు అంశాలపై ఎమ్మెల్సీ కళ్యాణ్ చక్రవర్తి చర్చించారు.

ఘనంగా ప్రారంభమైన కలివేలమ్మ తిరునాళ్ల

వెంకటగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: పట్టణంలోని తూర్పు వీధిలో కలిసి ఉన్న గ్రామ శక్తి స్వరూపిని కలివేలమ్మ తిరునాళ్ల వైభవంగా ప్రారంభమైంది. మొదటిరోజు మాను ఎత్తే కార్యక్రమంలో తిరుణాల ప్రారంభమైంది. దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి తిరునాళ్లను నిర్వహిస్తారు. అమ్మవారికే ప్రత్యేక అలంకారాలని చేసారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారికి బుగ్గ చొక్కా పెట్టే కార్యక్రమం రోజు పట్టణపుర వీధిలో ఊరేగిస్తారు.

పరకామణి వివాదంపై సీబీఐ విచారణ జరపాలి :ఎంపీ

వెంకటగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: తిరుమల పరకామణి అంశంపై సిబిఐ చేత విచారణ జరిపించాలని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ఆరోపణల వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల విశ్వాసం దెబ్బతింటోందని తిరుపతి ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశం సిబిఐ విచారణ కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకి, భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తికి వేర్వేరుగా లేఖలు రాశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆధారాలు లేకుండా పరకామణిలో దొంగతనం, దుర్వి నియోగం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తోందని తన లేఖలో పేర్కొన్నారు. తిరుమల పరకామణి కేవలం నిధుల సమాహారం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని స్పష్టం చేశారు. పవిత్రమైన తిరుమల ఆలయం ఎప్పటికీ రాజకీయాల నుండి దూరంగా ఉండాలని, కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

పదోన్నతి పొందిన ఎంపీడీవోకు ఘన సన్మానం

వాకాడు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన ఉమామహేశ్వరకు పదోన్నతి పొందిన ఎంపీడీవో గా ఎస్. ఉమామహేశ్వరరావు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మానం ఉద్దేశించి ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఉమామహేశ్వర రావు ఎంతో క్రమశిక్షణతో మరియు పనిపట్ల నిబద్ధతతో ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేసే ఆలోచన ఎంతో గొప్పదని దాన్ని గుర్తించి ప్రభుత్వం వారికి పదోన్నతి కల్పించారన్నారు. ఎంపీడీవో, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు దృశ్యాలువాతో సత్కరించారు. పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై ఆందోళన వద్దు : డాక్టర్ షరీనా

గూడూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: టీబీ వ్యాధిపై ఆందోళన చెందరాదని తిరుపతి జిల్లా గూడూరు వైద్య విధాన పరిషత్ సూపరింటెండ్ డాక్టర్ షరీనా అన్నారు. సోమవారం ఆ బైండింగ్ హోప్ ట్రస్ట్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ట్రస్ట్ చైర్మన్ గత ఐదు సంవత్సరాల నుంచి 500 మందికి ప్రతినెల ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ పాకెట్లు అందజేయడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మందులతో పాటు న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుంటే తప్పకుండా వ్యాధి నయమవుతుందని ఆమె పేర్కొన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్‌తో పాటు స్వయం ఉపాధి పథకాలను కూడా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మ. ఏవో కమల్ కిరణ్,. జయ ప్రకాష్, సురేందర్ రెడ్డి ప్రియాంక, క్రాంతి కుమార్, శకుంతల. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన

గూడూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఆర్.సుజన మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు. అదే విధంగా 3 సంవత్సరాల పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రం నందే పిల్లలకు గట్టి పునాది ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

అంబెడ్కర్ భవన నిర్మాణస్థలంను అప్పగించాలని వినతి

దక్కిలి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త: మండలంలోని మోపూరు రోడ్డు వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ భవన నిర్మాణస్థలంను అప్పగించేందుకు చర్యలు తీసుకోవాలని సోమవారం తిరుపతిలోని కలెక్టరు కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో జిల్లా జాయింట్ కలెక్టరుకు ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనరు గద్దల మునెయ్య వినతిపత్రం అందజేశారు. మోపూరు రోడ్డు వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంను అంబెడ్కర్ భవనానికి కేటాయించాలని జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో పాటు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషనరుకు ధరఖాస్తు చేసుకోగా 2023 సంవత్సరంలో 0.03 సెంట్లు స్థలంను కేటాయిస్తూ అప్పట్లో జిల్లా అధికారులకు స్థానిక రెవిన్యూ శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారని ఆవినతి పత్రంలో తెలిపారు. ఈసమస్యను పరిష్కరించాలని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తహశీల్దారుకు చెప్పినా పరిష్కరించలేదని చెప్పారు. ఈకార్యక్రమంలో ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనరు కరిపం శీనయ్య, మాలమహానాడు నాయకుడు మునెయ్య,ఎంఆర్‌పీఎస్ నాయకులు దగ్గవోలు పాపయ్యమాదిగ,గద్దల కృష్ణయ్యమాదిగ,ఎరుకుల హక్కుల పోరాట సమితి నాయకులు బండి రవి,బాబ్జి,చెంచయ్యలు పాల్గొన్నారు.

పౌరులకు నాణ్యమైన సేవలు

- రైతు సమస్యలు గుర్తించి పరిష్కారానికి చర్యలు
- ఈ-ఆఫీసు ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు - మామిడి రైతుకు రూ.150 కోట్ల సబ్సిడీ విడుదలకు సిద్ధం - కలెక్టర్ సుమిత్‌కుమార్

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: పౌరులకు నాణ్యమైన పౌర సేవలు అందించడంపై అధికారులు దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సోమవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఇతర అధికారులతో వర్చువల్‌గా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత గడువులోపు రీఓపెన్‌కు అవకాశం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై అందిన ప్రతి అర్జీని నాణ్యతతో ఆలసత్వం లేకుండా పరిష్కరించా లన్నారు. కలెక్టరేట్‌కు ప్రతి వారం సమస్యలపై 200 నుండి 300 అర్జీలు వస్తున్నాయని ఇందులో 30 శాతం అర్జీలు మండల స్థాయిలోనే పరిష్కారం అవుతాయని, ఈ అర్జీల పరిష్కారానికి మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు తమ కింది స్థాయి అధికారులకు అర్జీలు పంపిన అనంతరం అవి పరిష్కారం అయ్యాయా! లేదా! అని తెలుసుకోవాల్సిన బాధ్యత వుందన్నారు. జిల్లాలోని అన్ని శాఖల హెచ్ఓడిలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తరాల కోసం కార్యాలయాల్లో ఈ-ఆఫీసు ద్వారా ఫైల్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు ప్రతి రోజు నిర్వహించే టూర్ డైరీ సంబంధిత జిల్లా అధికారులకు అందజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణానికి దర్భచాప,తాడు సిద్ధం

తిరుమల, సెప్టెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామికి జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ధ్వజారోహణ ఘట్టానికి అవసరమైన దర్భచాప,తాడును టిటిడి అటవీశాఖ సిద్ధం చేసింది. డిఎఫ్ఓ ఫణికుమార్ నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది కొద్దిరోజులుపాటు ప్రత్యేక విష్ణుదర్భకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామం లోనిని అటవీప్రాంతంలో సేకరించారు. ఈ దర్భను వారంరోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి చాప,తాడుతయారుచేశారు. సోమవారం సాయంత్రం తిరుమలకు తీసుకువచ్చి ఆలయంలోకి చేర్చారు. రంగనాయకుల మండపంలో వీటికి డిఎఫ్ఓ ఫణికుమార్ నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అధికారులకు అందజేశారు.

భారత ఉప రాష్ట్రపతి, సీఎం చంద్రబాబు ఈనెల 24,25 తేదీల్లో తిరుమలకు రానున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను తాజ్ హోటల్ వద్ద పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా అధికారులు

తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త

ఆలంకరణలతో ఆకట్టుకుంటున్న అమ్మవార్లు

శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వర లయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. సుమారు 100పైగా రకాల బొమ్మలను ఇక్కడ ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తు తున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారిని శైల పుత్రి అలంకారం జరిపారు ముత్యాలమ్మ ఆలయంలో చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. సోమవారం ఆలయాల్లో డెప్యూటి ఇఒ ఎన్ ఆర్‌కృష్ణారెడ్డి, ఎఇఒ హేమామాలిని, చిన్న ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య ఆలయం నుంచి అర్చకులు,వేదపండితులు దక్షిణామూర్తి, అర్థగిరి,గోవిందశర్మ తదితరులు పాల్గొని పర్యవేక్షిస్తున్నారు.

గొడుగులకు తిరుపతిలో ఘన స్వాగతం..

తిరుపతి రవాణా, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాల వాహన సేవలో వినియోగించే గొడుగులను ప్రతి ఏడాది చెన్నై నుంచి ఫోవైసీ అలిమేలు మంగమ్మ అండ్ ట్రస్టీ నిర్వాహకులు గోపాలకృష్ణ ఈదయ చంద్రం నిరంజన్ ద్వారా 8 గొడుగులు గత పది సంవత్సరాలుగా తీసుకు వస్తున్నారు. ఈ గొడుగులు పాదయాత్ర సోమవారం తిరుపతికి చేరుకోవడంతో స్థానిక రాముల వారి ఆలయం వద్ద స్థానిక భక్తులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. టీటీడీ మాజీ బోర్డ్ మెంబర్లు పోకల అశోక్ కుమార్, పసుపులేటి హరిప్రసాద్, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కూటమి నాయకులు ఊకా విజయ్ కుమార్, పోనగంటి భాస్కర్, గోపాల్, సింగంశెట్టి సుబ్బరామయ్య, పోకల జనార్ధన్, హనుమంతరావు, కంబాలరాము, సుబ్రహ్మణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, సురేష్ స్వామి, రవి ప్రసాద్, నవీన్, రెడ్డిబాబు, మణికంఠ, వాసు పాల్గొన్నారు.

రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణం

తిరుపతిరూరల్,సెప్టెంబర్22 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలంలో భూ ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు. అదును చూసి రాత్రికి రాత్రే మూడో కంటికి తెలియకుండా అక్రమ నిర్మాణాలు చేసేస్తున్నారు. నిన్న కనిపించని రేఖల నిర్మాణం తెల్లారేకల్లా వెలసిపోయింది. అక్రమ నిర్మాణాదారుల చాకచక్యం చూసి రెవెన్యూ అధికారులు విస్తుపోతున్నారు. తిరుపతిరూరల్ అవిలాల గ్రామ పంచాయతీ లెక్కదాఖల సర్వేనెంబర్ 360లో రాత్రికి రాత్రే నిర్మాణం చేసేసారు. రెవెన్యూ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ తుషార్ డూడి

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను సోమవారం ఎస్పీ తుషార్ డూడి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి సోమవారం జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారికను కలిసి పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

బంగారు తాపడంతో హంస వాహనం

-కల్యాణ వెంకన్నకు ప్రవాస భారతీయుడు వితరణ-స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి

చంద్రగిరి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ప్రవాస భారతీయుడు స్వామి వారికి హంస వాహనాన్ని బంగారు తాపడంతో తయారు చేయించి కానుకగా అందజేసినట్లు ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి తెలిపారు. స్వామి వారి పట్ల గల అచెంచల భక్తివిశ్వాసంతో సుమారు రూ.10 లక్షలు విలువైన హంస వాహనాన్ని వితరణ చేసినట్లు వివరించారు. ఈ క్రమంలో దాత కుటుంబానికి స్వామి వారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్థప్రసాదాలు, అర్చక ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎం.గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్‌బాబు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు పాల్గొన్నారు.

ఆలసత్వం లేకుండా సమస్యలు పరిష్కారం : ఎస్పీ తుషార్

చిత్తూరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను ఆలసత్వం లేకుండా పరిష్కరించాలని ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. జిల్లా పాత పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ తుషార్ డూడి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ఎస్పీ తుషార్ డూడితో పాటు ఆపరేషన్ ఎఎస్పీ, ఇన్‌ఛార్జీ అడ్మిన్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

వరసిద్ధుని దర్శించుకున్న మాజీ ఎస్పీ

కాణిపాకం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా గత ఎస్పీ మణికంఠచందోలు సోమవారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ రాజగోపుం వద్ద ఈఓ కె.పెంచల కిషోర్,అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారి వెంట ఆలయ ఏఈఓ రవీంద్రబాబు,చిత్తూరు రూరల్ వెస్ట్ సీఐ శ్రీధర్‌నాయుడు,కాణిపాకం ఎస్సై నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

అవినీతి, దోపిడీలకే ప్రైవేటీకరణ బాట

- రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి

కోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి కొత్తగా 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని రాష్ట్ర వైసీపీ కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. కోట మండలం విద్యానగర్‌లో పాదర్తి రాధాకృష్ణారెడ్డి నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 17 కాలేజీలలో ఐదింటిని వైఎస్ జగన్ ప్రారంభించారని, మరో కాలేజి కూడా ఆయన హయాంలో పూర్తి కాగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రారంభమ యిందన్నారు. పాడేరు, నంద్యాలలో రెండో సంవత్సరం తరగతులు జరుగుతు న్నాయని గుర్తుచేశారు. మిగిలిన కళాశాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉంటే పేద విద్యార్థులకు ఉచితంగా వైద్యవిద్య లభిస్తుందని చెప్పారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతా యన్నారు. కానీ సీఎం చంద్రబాబు మాత్రం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పేరుతో ప్రైవేటుకు అప్పగించేందుకు టెండర్లు పిలవడం దుర్మార్గమన్నారు. పేదలకు నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా ? మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు మానుకుని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఓ వైపు పంటలకు గిట్టుబాటు ధర లేక, యూరియా అందక రైతులు కష్టాలు పడుతున్నారని చెప్పారు. ఇవేమీ కూటమి పాలకులు పట్టించుకోవడం లేదని చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు వేదన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు 15 నెలల పాలనలో దాదాపు 70సార్లు హైదరాబాద్‌కు రాకపోకలు సాగించారని, ఐటీశాఖ మంత్రి లోకేష్ కూడా తండ్రి చంద్రబాబు బాటలోనే పయనిస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి పాదర్తి రాధాకృష్ణారెడ్డి, వేణురెడ్డి ఉన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ

కోట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు రెండోవిడత 15వ ఆర్థిక సంఘం నిధులు జమ అయినట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ చెప్పారు. అల్లంపాడుకు లక్షా 66వేల 665 రూపాయలు, చెందోడుకు 8 లక్షల 74 వేల 549 రూపాయలు, చిట్టేడుకు 12 లక్షల 43 వేల 68, గూడలికి 14,97,186, జరుగుమల్లికి 2,14,680, కర్లపూడికి 3,87,920, కేశవరానికి 5,00,561, కొక్కుపాడుకు 4,17,366 రూపాయలు, కోటకు 24,16,203, కొత్తపట్నం 10,18,746, మద్దాలికి 3,62,934, నెల్లూరుపల్లికొత్తపాలెంకు 8,02,918, పుచ్చలపల్లికి 2,25,415, రుద్రవరానికి 1,37,697, సిద్ధవరానికి 5,35,725, తిమ్మానాయుడుపాలెంకు 2,92,977, తిన్నెలపూడి 6,69,740, ఊనుగుంటపాలెంకు 4,78,341, ఉత్తమనెల్లూరుకు 2,00,527, వంజివాకకు 4,61,595, వెంకన్నపాలెంకు 5,78,569 రూపాయలు చొప్పున నిధులు జమఅయినట్లు ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు.

తూర్పుపల్లెలకు రోడ్డు సౌకర్యం కల్పించండి

- పవన్ కల్యాణ్‌కు ఎమ్మెల్యే విజయశ్రీ విజ్ఞప్తి

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: సూళ్లూరుపేట, తడ మండలాల పరిధిలోని పేర్నాడు, కొరిడి, వేనాడు గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సోమవారం విజ్ఞప్తి చేశారు. విజయవాడలో ఆమె పవన్ కల్యాణ్‌ను కలిసి ఈ గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని తెలిపారు. రైతులు, విద్యార్థులు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అలాగే దొరవారిసత్రం మండల పరిధిలోని మీజూరు వద్ద చెక్‌డ్యాం నిర్మాణం అత్యంత అవసరమని, ఈ చెక్‌డ్యాం నిర్మాణం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తే ఈ ప్రాంతంలో భూగర్భజలాలు పెరుగుతాయని తెలిపారు. దీనితో సాగు, మంచినీటి సమస్యలు తీరుతాయని విజయశ్రీ చెప్పారు. భవిష్యత్ తరాలకు ఈ ప్రక్రియ గొప్ప నీటి వనరుగా నిలుస్తుందని తెలిపారు. ఇందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందిస్తూ త్వరలోనే సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సూళ్లూరుపేటలో 477వ నేత్రదానం

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య భరద్వాజ సేవాసంస్థకు సోమవారం 477వ నేత్రదానం అందింది. మండల పరిధిలోని సర్వారెడ్డికండ్రిగ గ్రామానికి చెందిన జిమ్మి రామ్మూర్తి (85) మృతిచెందడంతో కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆయన నేత్రాల నుంచి కార్నియాలు సేకరించి చెన్నై శంకర్ నేత్రాలయకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ కోత

సూళ్లూరుపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: సూళ్లూరుపేట పట్టణంలో మంగళవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ కోత అమలులో ఉంటుందని విద్యుత్ శాఖ ఏఇ మోహిని సోమవారం తెలిపారు. ట్రీ కటింగ్ కారణంగా శ్రీనగర్ కాలనీ, బజారువీధి, పార్కు వీధి, కచ్చేరివీధి, పరమేశ్వరి నగర్, బ్రాహ్మణవీధి ప్రాంతాల్లో విద్యుత్ కోత అమలులో ఉంటుందని ఆమె చెప్పారు.

నవరాత్రి శోభ.. వివిధ అలంకరణల్లో అమ్మవారు

కోట,సెప్టెంబర్ 22 ప్ర